ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 17 నవంబరు, 2026 | పేజీలు :08

హుస్నాబాద్ ఆలయాల్లో కార్తీక శోభ

ప్రత్యేక పూజలుచేసిన
మంత్రి పొన్నం



ప్రజాపక్షం / హుస్నాబాద్: కోటి కార్తీక మాసం సోమవారం సందర్భంగా హరి హరులకు ప్రత్యేకమాసంగా భావిస్తారు. హుస్నాబాద్ పట్టణంలో మరకత శివాలయం, సిద్ధేశ్వర గుట్టపైన ఉన్న శివాలయాల్లో వేంకటేశ్వరాలయంలో మంత్రి పొన్నం , సతీమణితో శివాలయంలో ప్రధాన పూజారి అనిల్ శర్మ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదములు పంపిణీ చేసిదంపతులకు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి పంచలోహ విగ్రహాలను తొడిగారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

విద్య, వైద్యం ,సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి
దామోదర్ రాజనర్సింహ

ప్రజాపక్షం /సంగారెడ్డి : సమాజంలోని ప్రతి పేదవాడికి విద్య,వైద్యం భద్రత కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్‌రాజనర్సింహ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా సామాజిక భద్రత కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేయూత పిచన్లను మంజూరు చేస్తోందని తెలిపారు. సోమవారం అందోల్ మండలం సంగుపేట ఎక్స్ రోడ్డులోని శ్రీ లక్ష్మి దేవి గార్డెన్స్‌లో నిర్వహించిన నూతన చేయూత పించన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందోల్ జోగిపేట మున్సిపాలిటీతో పాటు అందోల్ చౌటకూరు పుల్కల్ ,వట్‌పల్లి మండలాలకు చెందిన నూతన పించన్ లబ్ధిదారులకు మంజూరు ప్రోసిడింగ్స్ పంపిణీ చేశారు.



అ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 4.50 లక్షల చేయూత పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో 18 వేలకు పైగా అందోల్ నియోకవర్గంలో 3 వేలకు పైగా నూతన పింఛన్లు మంజూరయ్యాని పేర్కొన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరిమహిళలు ,కల్లుగీత చేనేత కార్మికులకు చేయూత పింఛన్లు ఆర్థిక భరోసా కల్పిస్తూ గౌరవప్రదమైన జీవితానికి తోడ్పడతాయని అన్నారు. అందోల్ నియోజకవర్గంలో 4 వేల ఇందరమ్మ, ఇళ్లు మంజూరు కాగా ఇ ప్పటి వరకు సుమారు వెయ్యి ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని మిగిలిన ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని వివరించారు. సొంత స్థలం ఉన్న పేదలకు ఇళ్లు మంజూరు చేయ డంతో పాటు స్థలం లేని నిరుపేదలకు కూడా ఇళ్లు మంజూరు చేసే దిశగా ప్రభుత్వ కృషి చేస్తోందని తెలిపారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి కోటేశ్వరులుగా ఎదగాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు పెద్దవి త్తున బ్యాంకు లింకేజీలు ,రుణాలు వడ్డిలేని రుణాలు అందిస్తు ప్రోత్సహిస్తుందని మంత్రి తెలిపారు. అందోల్ నియోజకవర్గం విద్యాహబ్‌గా అభివృద్ధిచెందుతోందని మంత్రి అన్నారు. యువతకు స్థానికంగానే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందకు అందోల్ నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ప్రభుత్వం సమాజంలోని చివరి వ్యక్తికి కూడా సంక్షేమ ఫలాలు అందేలా పనిచేస్తోందని అన్నారు. జిల్లాలో ప్రస్తుతం 1,48,562 మంది లబ్ధిదారులకు ప్రతి నెల రూ. 32.73 కోట్ల పించన్లు అందిస్తున్నట్లు వివరించారు. తాజాగా మరో 18,591 మందికి నూతనంగా చేయూత పించన్లు మంజూరు చేయ గా వీరికి ప్రతి నెల రూ. 4.24 కోట్ల పించన్ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాం డు ,ఆర్‌డిఒ రమేష్, బాబు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి జగదీష్, డిఆర్‌డిఎఎపిడి సూర్యారావు, మున్సిపల్ కమీషనర్, అందోల్, చౌటకూరు, పుల్కల్, వట్‌పల్లి, మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఒలు, గ్రామసర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు నూతన పించన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ ధ్యేయం

పాలకుర్తి ఎమ్మెల్యే
మామిడాల యశస్విని రెడ్డి

ప్రజాపక్షం/రాయపర్తి: పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పాలకుర్తి ఎంఎల్‌ఏ మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో 940 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్లను మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి, పేద కుటుంబాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వారికి పింఛన్ల రూపంలో ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తోందని తెలిపారు. ప్రతి కుటుంబంలో సంక్షేమ వెలుగులు నిండాలనే ఉద్దేశ్యంతో అర్హులైన వారికి నూతన ఫించన్లు మంజూరు చేస్తున్నామని, రాయపర్తి మండలంలో 940 మందికి పింఛన్లు మంజూరు కావడం సంతోషకరమని పేర్కొన్నారు. గ్రామస్తాయిలో ఏ ఒక్క అర్హుడూ సంక్షేమ ఫలాలకు దూరంగా కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులు, అధికారులపై ఉందని తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. డిఆర్‌డిఒ నాగపద్మజ, మండల ప్రత్యేకాధికారి శ్రీకాంత్ రెడ్డి, తహసీల్దారు శ్రీనివాస్, ఎంపిడిఒ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సహేంద్ర భిక్షపతి, గుగులోత్ స్వప్న విజయ్, చిర్ర వేణు, రాయిని యాకన్న, కందికట్ల స్వప్న సంతోష్, పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎంపి డాక్టర్ కడియం కావ్య,
ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజాపక్షం/జాఫర్‌ఘడ్: అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యామని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. సోమవారం జఫర్‌గఢ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన చేయూత నూతన పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జఫర్‌గఢ్ మండలంలో కొత్తగా ఐదు కేటగిరీల కింద 717 మందికి చేయూత పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. వీరిలో 168 మంది దివ్యాంగులు, 27 మంది ఒంటరి మహిళలు, ఆరుగురు పెళ్లికాని మహిళలు, 105 మంది గీత కార్మికులు, ఒక చేనేత కార్మికుడు, 410 మంది వితంతువులు ఉన్నారని వివరించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం,

మహిళా సాధికారతకు ప్రాధాన్యమిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న పింఛన్లకు అదనంగా కొత్తగా సుమారు 4.5 లక్షల మందికి పింఛన్లు మంజూరు చేస్తున్నామని, ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల సంక్షేమం, అన్ని వర్గాల అభ్యున్నతేనని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రెండు విడతల్లో 8 లక్షల ఇళ్లను మంజూరు చేశామని, సన్నబియ్యం పంపిణీ ద్వారా కోటి పది లక్షల మందికి లబ్ధి చేకూరుతోందని చెప్పారు.మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని అన్నారు. మహిళా సంఘాలను ఆర్టీసీ బస్సుల యజమానులుగా తీర్చిదిద్దడంతో పాటు సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు

తరువాయి 2వపేజీలో....

గెస్ట్ స్పెషల్ ఎడ్యుకేటర్ల నియామకానికి దరఖాస్తులు

ప్రజాపక్షం/జనగామటౌన్: జిల్లాలోని పి ఎం శ్రీ ఉన్నత పాఠశాలల్లో 14 మంది గెస్ట్ స్పెషల్ నీడ్స్ ఎడ్యుకేటర్లను ఐదు నెలల కాల పరిమితికి తాత్కాలిక ప్రాతిపదికన నియమి ంచుటకు అర్హత, తగిన విద్యార్హతలు కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిం చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్ర కటనలో తెలిపారు. పి ఎం శ్రీ పాఠశాలల్లో మొత్తం 14 పోస్టులకు చివరి తేదీ ఈనెల 2 0వ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ద రఖాస్తులను జిల్లా విద్యా ధికారి కార్యా ల యంలో సమర్పించాలని, పరీక్షను ఐడి ఒసి కాంప్లెక్స్‌లో ఈ నెల 22న ఉదయం 11గ ంటలకునిర్వహించడంజరుగుతుంద న్నారు.

పిఆర్‌సిపై కాలయాపన తగదు



ప్రజాపక్షం/బచ్చన్నపేట: తెలంగాణ రాష్ట్ర రెండవ పిఆర్‌సిఅమలుపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని, వెంటనే పిఆర్‌సిని ప్రకటించి అమలు చేయాలని టిఎస్ యుటి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మడూరి వెంక టేష్ డిమాండ్ చేశారు. మండలంలో నిర్వ హించిన టిఎస్ యుటిఎఫ్ మండల మహా సభ మండల అధ్యక్షుడుమాడిశెట్టి కృష్ణమూ ర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కా ర్యదర్శి మడూరి వెంకటేష్ మాట్లాడుతూ ఉ ద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వారి అసంతృప్తిని తొలగించాలంటే వెంటనే పిఆర్‌సిని ప్రకటించడమే మార్గమన్నారు. అనంతరం నూతన టిఎస్ యుటిఎఫ్ మం డల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మం డల అధ్యక్షుడుగా బాల్నె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గుండె కనకయ్య, ఉపాధ్యక్షు డిగా ఎండి ముజీబ్, జె రాధ, కోశాధికారిగా కె సత్యనారాయణ, మండల కార్యదర్శు లుగా విజయ్ కుమార్, రాజు, సంపత్ కు మార్, వెంకటాచలం, స్వరాజ్, వాసంతి, దీ క్షిత, తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో కృష్ణమూర్తి, కనకయ్య, రాజమౌళి, శ్రీనివాస్, రాజశేఖర్, సంపత్, రమేష్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కల్పిస్తోందని వివరించారు. అర్హత ఉండి పింఛన్లు రాని వారు ఆందోళన చెందవద్దని, స్థానికంగా ప్రత్యేక కేంద్రాల ద్వారా దరఖాస్తుల్లోని లోపాలను సరిచేసి అర్హులందరికీ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. కొత్తగా పింఛన్లు మంజూరైన వారి ఖాతాల్లో ఈ నెల 19న నగదు జమ అవుతుందని తెలి పారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి విశేష కృషి చేస్తున్నారని, ఆయన ముందుచూపుతో నియోజకవర్గానికి సుమారు రూ.2 వేల కోట్ల నిధులు సమకూరాయని ప్రశంసించారు. డిగ్రీ కళాశాల, 100 పడకల ఆసుపత్రి, దేవాదుల నీటితో సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేప ట్టడం అభినందనీయమన్నారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేస్తున్న కృషిని అభినందిస్తూ, ప్రజలకు అవస రమైన అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే, ఎంపీ నిధుల నుంచి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీతో కలిసి నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మా ట్లాడుతూ.. 2022 నుంచి కొత్త పింఛన్ల కోసం ఎదురుచూ స్తున్న అర్హులైన పేదలకు ప్రభుత్వం తాజాగా అవకాశం కల్పించిందన్నారు. గ్రామాల్లో వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు పింఛన్ల కోసం పడుతున్న ఇబ్బం దులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి రాష్ట్రవ్యాప్తంగా కొత్త పింఛన్లు మంజూరు చేశారని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 44.50 లక్షల పింఛన్లకు అదనంగా 4.63 లక్షల కొత్త పింఛన్లు కలిపి దాదాపు 45 లక్షల మందికి పైగా లబ్ధి చేకూరుతోందని, ఇందుకోసం ఏటా రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమ, అభివృద్ధి రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అర్హత ఉండి పింఛన్ రాని వారు స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఆర్ఓ శ్రీనివాస్ ఎంపిడిఒలు దయాకర్, రెవెన్యూ అధికారులు, పిఎసిఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, , సర్పంచులు, కాంగ్రెస్ నాయ కులు, లబ్ధిదారులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా



ప్రజాపక్షం/జనగామ: ప్రజావాణి ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ బెన్నాలోమ్‌తో కలిసి ప్రజల నుండి విజ్ఞప్తుల్ని స్వీకరిం చారు. ప్రజల నుండి వచ్చిన 298 విజ్ఞప్తులను స్వీకరిం చారు. అనంతరం అధికారులతో మాట్లాడారు. జిల్లాకు చెంఈదిన వివిధ జర్నలిస్టు సంఘాలు వార్తా పత్రికలు, మీడియా సంస్థల ప్రతినిధులు వార్తా పత్రికలు మీఇ సంస్థ లకు వచ్చ అర్హత గల ప్రకటనల ఆదాయంలో 10శాతం వాటా జర్నిస్టుల పెన్షన్, సంక్షేమ నిధికి కేటాయించాలని, ప్రభుత్వం తరుపున మూడు శాతం వాటా అందించాలని ప్రత్యేక బ్యాంక్ ఖాతా ఏర్పాటు చేసి పారదర్శక అడిటింగ్‌తో నిధిని నిర్వహించాలని, అర్హులైన పనిచేస్తున్న,వదివి విరమణ చేసిన జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా నిపుణులు కమిటి ఏర్పాటు చేయాలని చేసిన విజ్ఞప్తులను స్వీకరించారుపలు సమస్యలపై వచ్చిన ప్రజలు స్వయంగా కలెక్టర్‌కు విజ్ఞప్తులు సమర్పించగా సానుకూ లంగా స్పందించి ఆయా శాఖల పరిధిలోని అధికారులకు బదలాయించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి సిఇఒ బలరా మరావు, డిఆర్‌డిఒ భాస్కర్, సిపిఓ చినకోట్యానాయక్, ఎన్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ప్రత్యేక పెన్షన్ పథకం ఏర్పాటు



ప్రజాపక్షం/భూపాలపల్లి: ప్రజా సమ స్యలను నిరంతరం వెలుగులోకి తీసుకు వస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తున్న జర్నలిస్టుల భవిష్యత్తుకు భద్రత కల్పిం చాలని భూపాలపల్లి జిల్లా రిపోర్టర్లు ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులకు ప్రత్యేక పెన్షన్ పథకంతో పాటు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్న, మధ్యతరహా పత్రికలు, స్థానిక మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జర్నలిస్టుల కోసం ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి, ప్రభుత్వ, ప్రైవేటు ప్రకటనల ఆదాయంలో 10 శాతం నిధికి కేటాయించాలని ప్రతిపా దించారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 3 శాతం మ్యాచింగ్ గ్రాంట్ అందించాలని కోరారు. ఈ నిధులతో అర్హులైన జర్నలిస్టులకు పెన్షన్, ఇతర సంక్షేమ ప్రయోజనాలు కల్పించాలని, నిధుల నిర్వహ ణకు ప్రత్యేక బ్యాంకు ఖాతా ఏర్పాటు చేసి పారదర్శకంగా వినియోగించాలని సూచించారు. పథకం అమలుకు జర్నలిస్టులు, సీనియర్ సంపాదకులు, సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. పత్రికలు, మీడియా సంస్థలు, సంఘాలతో సంబంధం లేకుండా మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులంద రికీ ఈ పథకం వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతి పాదనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అమలుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో తిక్క ప్రవీణ్, సామంతుల శ్యామ్, నరేందర్, అడ్డగట్ల శ్రీనివాస్, నెరెళ్ల జోసఫ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోషకాహారం

ప్రజాపక్షం/బచ్చన్నపేట: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆ రోగ్యం, పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ దుబ్బగుంటపల్లి ప్రా థమికోన్నత పాఠశాల ఆదర్శంగా నిలుస్తోంది. విద్యార్థుల పాఠశాల లో ఉన్నంతసేపు ఆకలితో ఉండకుండా, ఆరోగ్యంగా, ఉత్సాహంగా చదువుకోవాలనే లక్ష్యంతో సాయిరెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్ర స్ట్ ఆధ్వర్యంలో ప్రతి రోజు ఉదయం ప్రార్థనకు ముందుకు విద్యార్థు లకు అరటిపండ్లు పంపిణి చేసే కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ కల్నల్ దా . సి నరేందర్ రెడ్డి సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి బాలకిషన్ రావు హాజరై ప్రారంభించా రు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కో ఆర్డినేటర్ కనకయ్య, హెచ్ఎం అమీర్, ఉపాధ్యాయులు దీక్షిత, మమత, పద్మ, గ్రామస్థులు, విద్యా ర్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గురుకులాల శాశ్వత ఏర్పాటుకు ప్రభుత్వ భూములు కేటాయించాలి

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలానికి 2018లో మంజూరైన రెండు మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బిసివెల్ఫేర్ గురుకుల పాఠశాలల ను ఇతర ప్రాంతాల నుంచి తిరిగి మండల కేంద్రానికి తరలించి, శా శ్వత భవనాలు నిర్మించి ఏర్పాటు చేయాలని క్లీన్ ఫ్యూచర్ సొసైటీ వ్య వస్థాపక అధ్యక్షుడు గంగరబోయిన మహేందర్ ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల ప్రజావాణిలో అధి కారులకు వినతిపత్రం ఆయన అందజేశారు. మండల కేంద్రంలో అ నువైన ప్రభుత్వ భూములను గుర్తించి, గురుకుల పాఠశాలల శాశ్వత భవనాల నిర్మాణానికి తక్షణమే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నిడిగొండ శ్రీనివాస్, సిరిపాటి అరుణ్ కుమార్, మంగళిపల్లి భాస్కర్, ఆరె మోహన్, తదితరులు పాల్గొన్నారు.

జెడ్‌పిహెచ్ఎస్‌లో భవిత కేంద్రం

ప్రజాపక్షం/గార్ల ; మండల కేంద్రంలోని జడ్పి ఉన్నత పాఠశాల (జె డ్‌పిహెచ్ఎస్) బాలుర ప్రాంగణంలో ప్రత్తేక అవతసరాలు గల పిల్లల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన భవిత కేంద్రం సోమవారం అత్య ంత ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్,సర్పంచ్ బానోత్ పార్వతి, మండల విద్యాశా ఖాధికారి .జి వీరభద్రరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు పి.పద్మావతి, ఉపాధ్యాయులు సిహెచ్ రమేష్,విద్యా ర్థులు,వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో మహిళా కమిషన్ సభ్యురాలి ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం/గూడూరు;విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరు గైన వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహించరాదని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు నూనవత్ రాధా సూచించారు. గూడూరు మండ ల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠ శాలను ఆమె ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈసందర్భం గా పాఠశాలలోని విద్యాబోధన విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు పరిసరాల పరిశుభ్రత వంటశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనం తరం ఉపాధ్యాయులు విద్యార్థులతో ఆమె ముఖాముఖిగా మాట్లాడి విద్యాబోధన తీరుతెన్నులు చదువులో ఎదురవుతున్న సమస్యలు పాఠ శాలలో అందుతున్న సదుపాయాల గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ప్రతి విద్యార్థి సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప ట్టుదలతో చదివితే ఉన్నత శికరాలను అధిరోహించవచ్చని ఆమె తెలి పారు. విద్యార్థులకు అందించే భోజనం వసతి సౌకర్యాల విషయంలో రాజీ పడకుండా బాధ్యతాయుతంగావ్యవహరించాలని సూచించారు.

అన్నదాతకు అండగా నిలిచే బీమాకు బ్రేకు!

సిపిఐ మానుకోట జిల్లా కార్యదర్శి విజయసారధిరెడ్డి

ప్రజాపక్షం/గూడూరు;రైతు కుంటుబాలకు భరోసా గా నిలివాల్సిన రైతు బీమా పథకం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మా రుతోంది. 2006–27 సంవత్సరానికి సంబంధించి ప్రభు త్వం ప్రీమియం చెల్లింపులు చేపట్టకపోవడంతో బీమా ర క్షణపై రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఏటా ఆగస్టులో పూర్తికావాల్సిన ప్రీమియం చె ల్లింపులు నవంబర్ వచ్చినా జరగకపోవడం మరోవైపు కొత్త బీమా పథకంపై ప్రచారం సాగుతుండటంతో అన్నదాతల్లో అయోమయం నెలకొంది. రైతు ఆకస్మికంగా మరణిస్తే వారి కటుంబానికి అందాల్సిన రూ. 5 లక్షల బీమా పరిహారం పరిస్థితి ఏమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమవున్నాయి. మహబూబాబాద్ జిల్లాలో నవంబర్ 16.2026 నాటి గణాంకాల ప్రకారం మొత్తం 18 మండ లాల పరిధిలో 1.46.052 మంది రైతులకు ఎల్ఐసి బీమా ఐడిలు జారీ అయ్యాయి. మండలాల వారీగా చూస్తే మరిపె డ మండలం 16.557 మంది రైతులతో ప్రథమ స్థానంలో ఉండగా మహబూబాబాద్ 13.125 నెల్లికుదురు 17.724 తొర్రూరు 11.231 కేసముద్రం 10.829 మంది రైతులతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.అత్యల్పంగా గంగారం మండ లంలో 3.243 మంది రైతులకు బీమా ఐడిలు జారీ అ య్యాయి. రైతు కుటంబాలకు అండగా నిలిచేందుకు ప్రభు త్వం 2018లో రైతు బీమా పథకాన్ని ప్రారంభించింది. 18 నుంచి 59 సంవత్సరాల వయసున్న అర్హులైన రైతులు మర ణిస్తే వారి కుటంబానికి రూ 5 లక్షల పరిహారం అందించే లా నిబంధనలు రూపొందించారు. రైతులపై ఎలాంటి ఆ ర్థిక భారం పడకుండా బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే ఎల్ ఐసికి చెల్లిస్తోంది.ప్రస్తుత రైతు బీమా స్థానంలో మరో సార్వ త్రిక బీమా పథకాన్ని నవంబర్ 19న నుంచి అమలు చేయా లనే ఆలో.నలో ప్రభుత్వం ఉన్నట్లు ప్రచారం జరుగు తోంది.అయితే ప్రస్తుత పథకాన్ని కొనసాగిస్తారా? కొత్త పథకం అమల్లోకి వస్తే ఇప్పటికే బీమా ఐడిలు పొందిన రైతులకు ఎలాంటి రక్షణ కల్పిస్తారు? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.కటుంబానికి జీవనాధారమైన రైతు ఆకస్మకంగా మరణించినప్పుడు అందే రూ 5లక్షల పరి హారం ఆ కటుంబానికి ఎంతో ఆసరాగా నిలుస్తుంది. ఈ నెపథ్యంలో కొత్త పథకం పేరుతో పథకం ప్రయోజనాలకు విఘాతం కలగకుండా చూడాలని ప్రీమియం చెల్లింపులపై ప్రభుత్వవ వెంటనే స్పష్టత ఇవ్వాలని రైతులు కటుంబాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రైతు బీమాను వెంటనే చెల్లించచాలి

సిపిఐ మానుకోట జిల్లా కార్యదర్శి విజయ సారధి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతు కుటంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రవేశపెట్టిన రైతు బీమా పథకం రైతులకు ఎంతో అండగా నిలుస్తోంది. అలాంటి కీలకమైన పథకానికి 2026–27 సంవత్సరానికి సంబంధించి ఇప్పటివరకు ప్రీమియం చెల్లించకపోవడం ఆందోళనకరం ప్రభుత్వం వెంటనే బీమా ప్రీమియం చెల్లించి రాష్ట్రంలోని రైతులందరికీ బీమా రక్షణ కొనసాగిం చేలా చర్యలు తీసుకొవాలని అన్నారు. కొత్త పథకం అమలు పేరుతో ఇప్పటికే ఉన్నత రైతు బీమా ప్రయోజనాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలి రైతు కుటంబాల భద్రకు భరోసా కల్పిస్తూ రూ 5 లక్షల బీమా పరిహారం అందేలా ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన ప్రకటన చేయాలని సూచించారు. రైతుల పక్షాన ప్రభుత్వం బాధ్యతగా వ్యవహ రించి అన్నదాతలకు అండగా నిలువాలని ఆయన కోరారు.

కష్టపడితే విజయం తప్పక వరిస్తుంది : కలెక్టర్



ప్రజాపక్షం/భూపాలపల్లి : కష్టపడి చదివితే విజయం తప్పక వరిస్తుందని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భోజన వసతులతో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ తరగతులను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఉచిత శిక్షణ కేంద్రాన్ని సందర్శించి అభ్యర్థులతో మాట్లాడి శిక్షణ తరగతుల నిర్వహణ, కల్పిస్తున్న వసతుల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ,అభ్యర్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణతో చదివి తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ, పేద అభ్యర్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లి శిక్షణ పొందడం ఆర్థికంగా భారమవుతుందని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణతో పాటు భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు రాత పరీక్షల సన్నద్ధతతో పాటు పోలీస్ ఉద్యోగాలకు అవసరమైన ఫిజికల్ ఈవెంట్స్‌లో రాణించేందుకు గ్రౌండ్ కోచింగ్ కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు. కేవలం ప్రిలిమ్స్ పరీక్షలకే కాకుండా మెయిన్స్ పరీక్షల వరకు శిక్షణ కొనసాగిస్తామని, అభ్యర్థులు ఉద్యోగం సాధించే వరకు జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అభ్యర్థులు తమ బంగారు భవిష్యత్తు కోసం నిత్యం కష్టపడి చదవాలని, పట్టుదలతో శ్రమిస్తే విజయం తప్పక వరిస్తుందని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అభ్యర్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు,భూపాలపల్లి టౌన్ సీఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, శిక్షణ అభ్యర్థులు పాల్గొన్నారు.

పిల్లల సమస్యల పరిష్కారానికి పిల్లల ప్రజావాణి

ప్రజాపక్షం/ములుగు: పిల్లల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సోమవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో పిల్లల ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో యూనిసెఫ్ భాగస్వామ్యంతో నా రోజు..నా హక్కులు...నా భవిష్యత్ నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్డుడే హేమంత్ సహదేవరావు విద్యార్థుల నుండి దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు.

స్కావెంజర్స్‌కి రావాల్సిన బకాయిలను విడుదల చేయాలి

ప్రజాపక్షం/వెంకటాపురం(నూగురు): విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా పన్నెండు నెలలకు కనీసం రూ. 10,000/ ఏ నెలకు అదే నెలకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ పాఠశాలల స్కావెంజర్స్ యూనియన్ అధ్యక్ష తన ఎంపిడీవో కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించి ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన కొండ్రాపు అధ్యక్షతన ఎర్పాటు చేసిన సమావేశంలో వివిధ సంఘాలకు చెందిన స్కావెంజర్స్ ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపాల రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్కావెంజర్స్ వ్యవస్థను ప్రారంభించడం సంతోషమే కాని వారికి ఉద్యోగ భద్రత లేకుండా కనీస అవసరాల సరఫరా చేయకపోవడం దారుణమని అన్నారు. వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో సమ్మె చేయవలని ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యాక్షురాలు పోరెడ్డి ప్రమీల, తల్లడి ప్రమీల, నాగమణి, నిర్మలపాల్గొన్నారు.

ఉద్యోగుల సామూహిక సెలవు

ప్రజాపక్షం/వాజేడు: నూతన పెన్షన్ విదానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని తీసుకురావాలని కోరుతూ జిల్లా కేంద్రంలో నవంబర్ 17 న చేపట్టనున్న శాంతియుత సత్యాగ్రహ దీక్షకు మద్దతుగా మండలంలోని పలువురు ఉద్యోగులు సమూహిక సాదారణ సెలవు పెట్టారు.పాత పెన్షన్ విదానం పునరుద్దరణ కోసం ఉద్యోగులు చేపడుతున్న దీక్షకు మద్దతుగా ఈ సెలవు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ రాం సింగ్, గిర్దావర్ నేత కుమార స్వామి, జూనియర్ సహాయకులు తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛే ప్రజాస్వామ్యానికి పునాది



ప్రజాపక్షం/మంగపేట : జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా మంగపేట మండల కేంద్రంలో మంగపేట మండల వర్కింగ్ జర్నలిస్టు మండల అధ్యక్షులు కటుకూరి సాంబాశివారావు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా వర్కింగ్ జర్నలిస్టులు కేక్ కటింగ్ చేసిన అనంతరం స్వీట్స్ పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు కటుకూరి సాంబశివరావు మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి అంశాన్ని వర్కింగ్ జర్నలిస్టులు గమనించాలని, సామాన్య ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలపై వార్త రూపంలో పోరాటం చేయాలని అన్నారు. అంతేకాకుండా విలువలతో కూడిన జర్నలిజం చేయాలని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామ సమస్యను వెలుగులోకి తీసుకొచ్చి మండల అభివృద్ధికి దోహదం చేస్తున్న జర్నలిస్టులందరికీ ఈ సందర్భంగా జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వర్కింగ్ జర్నలిస్ట్ ప్రధాన కార్యదర్శి ఇప్పలపల్లి రమేష్ మాట్లాడుతూ పత్రికా రంగంలో ఎదురవుతున్న సమస్యలు, గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల సంక్షేమం, ప్రెస్ స్వేచ్ఛ పరిరక్షణపై చర్చించారు. మంగపేట లాంటి మారుమూల మండలంలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో స్థానిక జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, పత్రికా స్వేచ్ఛను కాపాడుకుంటూ, బాధ్యతాయుతమైన జర్నలిజం కొనసాగించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు ధర్మపురి శ్రీనివాస్ పోలసాని శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ఉగ్గమల్ల గణేష్, ప్రచార కార్యదర్శి తాళ్లూరి మధుకర్ అలాగే సంఘ సభ్యులు ఈసంపల్లి సురేందర్, స్నేహ కుమార్ గడ్డం ప్రశాంత్ అజరుద్దీన్, యాసం హరీష్, కోడెం నరేష్, బోడ ప్రవీణ్, నూతి వెంకటేశ్వర్లు తులసి పాల్గొన్నారు.

డిసెంబర్ 15 నుంచి ఆశాల నిరవధిక సమ్మె



ప్రజాపక్షం/భూపాలపల్లి : ఆశా కార్యకర్తలకు నెలకు రూ.18 వేల స్థిర వేతనం చెల్లించాలని,పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్స్ సీఐటీయూబిఆర్టీయూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వైద్య సేవలు అందించడంతో పాటు అంటువ్యాధుల నియంత్రణలో ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఉదయం నుంచి రాత్రి వరకు విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రస్తుతం రూ.9,900 మాత్రమే పారితోషికం అందుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఐదేళ్లుగా పారితోషికాలు పెంచకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆశాలకు రూ.50 లక్షల బీమా, రూ.50 వేల అంత్యక్రియల ఖర్చులు, పదవీ విరమణ ప్రయోజనంగా రూ.5 లక్షలు, పింఛన్, వేతనంతో కూడిన సెలవులు,ప్రసూతి సెలవులు కల్పించాలని కోరారు.ఏఎన్ఎం, జీఎన్ఎం శిక్షణ పొందిన వారికి పదోన్నతులు కల్పించాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు యూనియన్ కమిటీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బందు సాయిలు, సిఐటియు జిల్లా నాయకులు గుర్రం దేవేందర్,రాజేందర్, మైస రజిత,జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి అధ్యయనంతో ప్రాయోగిక జ్ఞానం



ప్రజాపక్షం/చిట్యాల: పుస్తక జ్ఞానంతో పాటు క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా విద్యార్థులకు ప్రాయోగిక అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి అధ్యయన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు స్థానిక రైస్‌మిల్లును సందర్శించి వరి ధాన్యం బియ్యంగా మారే విధానం, యంత్రాల పని తీరును తెలుసుకున్నారు. యాంత్రిక శక్తి, చలనశక్తి వంటి భౌతికశాస్త్ర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ధాన్యం గిడ్డంగిని సందర్శించి నిల్వ పద్ధతులు, నాణ్యత పరిరక్షణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పొందారు. సమీపంలోని చెరువును సందర్శించి నీటి నిల్వ సామర్థ్యం, కట్టల నిర్మాణం, నీటి సంరక్షణ అవశ్యకతను తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీని సందర్శించి సర్పంచ్, కార్యదర్శి ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో సమావేశమయ్యారు. గ్రామ పాలన, స్థానిక సంస్థల విధులు, గ్రామాభివృద్ధిలో ప్రజా ప్రతినిధుల పాత్ర గురించి వివరాలు తెలుసుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ బి శ్రీదేవి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం యుగంధర్, రమేష్, బాలకృష్ణ, రాజు, సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు. క్షేత్రస్థాయి పర్యటనతో పాఠ్యాంశాలను వాస్తవ జీవితానికి అన్వయించుకునే అవకాశం కలిగిందని విద్యార్థులు తెలిపారు.

కొద్ది రోజులకే దెబ్బతిన్న సిసి రోడ్డు

ప్రజాపక్షం/రేగొండ: జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం పెద్దంపల్లి గ్రామంలో ఇటీవల నిర్మించిన సిసి రోడ్డు కొద్ది రోజులకే దెబ్బతినడంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని ఆరోపిస్తూ సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్‌కు బిఆర్ఎస్ నాయకులు పసుల రత్నాకర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులపై సమగ్ర విచారణ జరిపి, నాణ్యత లోపాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దెబ్బతిన్న రోడ్డును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా మరమ్మత్తులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాధనం వృథా కాకుండా అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దంపల్లి ఉప సర్పంచ్ సకినాల రవీందర్, 8వ వార్డు సభ్యుడు అంబటి కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాల ఎస్ఓపై విచారణ ఏదీ?

ప్రజాపక్షం/కాటారం;మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధి బిలికల పాఠశాల ప్రత్యేక అధికారిణ ఎస్ ఓ వ్యవహారశైలిపై వచ్చిన ఆరోపణలపై ఇప్పటివరకు ఎలాంటి విచారణ చేపట్టారు,ఎలాంటి చర్యలు తీసుకున్నారు తెలపాలని కోరుతూ ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియోషన్ జిల్లా కార్యదర్శి బంప సుజాత ప్రవ్నించారు.ఈ మేరకు బాధ్యులపై తోణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యమంలో మరోమారు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా దీపావళికి ముందు కస్తూర్బా పాఠశాల ఎస్ఓ పాఠశాల సిబ్బందిని తన వ్యక్తిగత ఇంటి పనులకు ఉపయోగిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని అన్నారు. క్రిందిస్థాయి సిబ్బంది పట్ల వివక్ష చూపాస్తూ ఇబందులకు గురి చేయడం సరికాదని పేర్కొన్నారు.అదే విధంగా పాఠశాల ఆవరణలో నాటిన చెట్లను తొలగించడంపై విచారణ జరపలాలని తొలగించిన చెట్లు ఏమయ్యాయని వాటి వివరాలను వివరించాలని కోరారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి వచారణచే పట్టి బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వ భూములపై అక్రమ కట్టడాలను ఆపాలి

ప్రజాపక్షం/మహాదేవపూర్; మండలకేంద్రంలోని 600 బంచరాయి ప్రభుత్వ భూమిలో నిరంతరం జరుగుతున్న అక్రమ కట్టడాలను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ గ్రామస్థులు చింతకుంట్ల సాయి,కొలుగూరి శ్రీకాంత్ సోమవారం ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురౌతున్నాయనే ఆరోపణలు వస్తున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వేనిర్వహించి అక్రమ ఆక్రమణలు ఉన్నట్టు నిర్ధారణ జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే ప్రభుత్వ భూమిని అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేసారు.

కోటగుళ్లలోభక్తుల సందడి



ప్రజాపక్షం/గణపురం: కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా గణపురం మండల కేంద్రంలోని చారిత్రక కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , గణపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, ఎంపిడిఓ ఎల్ భాస్కర్‌తో పాటు పలువురు అధికారులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక సోమవారం సందర్భంగా మహిళలు తులసి, మారేడు చెట్ల వద్ద దీపాలు వెలిగించి దీపదానం చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

హనుమకొండ కలెక్టర్
చాహత్ బాజ్‌పాయ్



ప్రజాపక్షం/హనుమకొండ : హనుమకొండ జిల్లాలో నవంబర్ 22, 2026న నిర్వహించనున్న సబ్ నేషనల్ ఇమ్యూనైజేషన్ డే (పల్స్ పోలియో) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధ్యక్షతన జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశాన్ని గ్రీవెన్స్ అనంతరం కలెక్టరేట్ లోని మెయిన్ కాన్ఫెరెన్స్ హాల్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. గ్రామ స్థాయిలో సిబ్బందిని సమన్వయం చేసి, పల్స్ పోలియో కార్యక్రమానికి ఒక రోజు ముందుగానే గ్రామాల్లో టామ్‌టామ్ (దండోరా) ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని, విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్: వ్యాక్సిన్ సామర్థ్యం దెబ్బతినకుండా, కోల్డ్ చైన్ వ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని,జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ: పల్స్ పోలియో కార్యక్రమం జరిగే రోజుల్లో అంగన్‌వాడీ టీచర్లు విధిగా పాల్గొనేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని, మున్సిపల్ శాఖ: పట్టణ ప్రాంతాల్లో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ... పల్స్ పోలియో కార్యక్రమం ప్రాముఖ్యతను వివరిస్తూ, జిల్లాలో 05 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.22 నవంబర్ న జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లలో 05 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని...నవంబర్23, 24 ల్లో బూత్‌లకు రాని, పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించి, మిగిలిపోయిన చి న్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. హనుమకొండ జిల్లాలో మొత్తం 05 సంవత్సరాల వయస్సు గల చిన్నారులు 84,654 మంది ఉన్నట్లు అంచనా వేయగా, వీరందరికీ పోలియో చుక్కలు అందించేందుకు జిల్లావ్యాప్తంగా 497 పల్స్ పో లియో బూత్‌లు, 12 ట్రాన్సిట్ బూత్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమాన్ని 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 7 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 1 అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్, 1 PPP యూనిట్ ద్వారా నిర్వహించనున్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రామకాంత్, జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ , జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సౌమ్య నాయక్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ శ్రీకృష్ణారావు,రజిత, డాక్టర్ మురళి, డాక్టర్ జ్ఞానేశ్వర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బాధ్యులు డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, ఐఎంఎ అధ్యక్షులు ప్రవీణ్, రోటరీ క్లబ్ బాధ్యులు, మాస్ మీడియా అధికారి ప్రసాద్, సునీల్,తాహిర్ హుస్సేన్ పాల్గొన్నారు.

మొట్టమొదటి విలేకరి దళితుడేనా..డప్పు చాటింపే తొలి సమాచార మాధ్యమం!

ప్రజాపక్షం/నెక్కొండ : గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా డప్పు చాటింపు ద్వారా ఊరంతా తిరిగి ప్రజలకు సమాచారం చేరవేసిన వ్యక్తే తొలి విలేకరి అని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి ఈదునూరి యాకయ్య అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు గ్రామ సమాచార వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన డప్పు చాటింపును గుర్తు చేస్తూ, సమాచార వ్యాప్తిలో దళితుల పాత్రను సమాజం విస్మరించకూడదని ఆయన పేర్కొన్నారు. కాలం మారడంతో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అభివృద్ధి చెంద పత్రికారంగం ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభంగా ఎదిగిందన్నారు. అధికారుల తప్పిదాలను ప్రశ్నిస్తూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ, ఒత్తిళ్లు, బెదిరింపులకు తలొగ్గకుండా నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందుంచే జర్నలిస్టుల పాత్ర అమూల్యమని కొనియాడారు. ఒకప్పుడు డప్పు చాటింపుతో ఊరికి సమాచారం అందించిన చేతులు...నేడు ఆధునిక మీడియా యుగంలోనూ సమాజానికి సమాచారాన్ని చేరవేసి న చరిత్రను గుర్తు చేస్తున్నామని ఆయన వ్యాఖ్యానించారు. స మాచారాన్ని అందించే ప్రతి గొంతుకకు గౌరవం దక్కాలని, జ ర్నలిస్టులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందన లు తెలిపారు.

బాలల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

ప్రజాపక్షం/ఖానాపురం : బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని ఖానాపురం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం బాలల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల హక్కులు, సంరక్షణపై అవగాహన కల్పించారు. మండల స్థాయిలో పనిచేస్తున్న 23 ప్రభుత్వ శాఖలు , వాటి విధులు, అధికారులను పరిచయం చేశారు. బాల కార్మిక వ్యవస్థ వలన కలిగే అనర్థాలను వివరించారు. విద్యార్థులు తమ సమస్యలపై సంబంధిత శాఖల అధికారులకు దరఖాస్తులు అందజేయవచ్చని, వాటిని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ తె లిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఖానాపురం, పెద్దమ్మగడ్డ, కొత్తూరు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బం ది పాల్గొన్నారు.

గిరిజన హక్కుల పోరాటానికి ప్రతీక బిర్సా ముండా



ప్రజాపక్షం/నెక్కొండ : నవంబర్ 15న గిరిజనుల ఆత్మగౌరవ పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమరవీరుడు బిర్సా ముండా జయంతిని దేశవ్యాప్తంగా గిరిజన గౌరవ దినోత్సవంగా నిర్వహించారు. బ్రిటిష్ పాలకుల దోపిడి, అణచివేతకు వ్యతిరేకంగా గిరిజన హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఆయన నాయకత్వంలో 1899.. 1900 మధ్య సాగిన ఉల్గులాన్(మహా తిరుగుబాటు) ఉద్యమం బ్రిటిష్ పాలకులను సవాలు చేసింది. జల్, జంగల్, జమీన్(నీరు, అడవి, భూమి)పై గిరిజనులకు హక్కులు ఉండాలని నినదించారు. కేవలం 25 ఏళ్ళ వయసులోనే 1900 జూన్ 9న రాంచీ జైలులో ప్రాణాలు విడిచినా, ఆయన పోరాట స్ఫూర్తి నేటికి గిరిజన సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోంది.

కళాకారుల సంఘం అధ్యక్షుడిగా వావిలాల రాంబాబు

ప్రజాపక్షం/ములుగు : జిల్లా జానపద, సాంస్కృతిక కళల పరిరక్షణ, కళాకారుల సంక్షేమం, హక్కుల సాధన లక్ష్యంగా ములుగు జిల్లా కళాకారుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వావిలాల రాంబాబు ఎన్నికయ్యారు. మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా బొమ్మకంటి రజిత, పురుష విభాగం ఉపాధ్యక్షుడిగా మోతే రమేష్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర వెంకట్రాం, కోశాధికారిగా ఐలి దామోదర్(నాగరాజు) ఎన్నికయ్యారు. ప్రచార కార్యదర్శులుగా చుంచు రాజు, శంకర్, సహాయ కార్యదర్శులుగా డప్పు మల్లయ్య, గద్దల రాజేందర్, మీడియా ఇన్‌చార్జిగా కోరె అరవింద్ బాధ్యతలు చేపట్టారు. గౌరవ సలహాదారులుగా శ్యామెల్ నాయక్, గోల్కొండ భిక్షపతి, మార్త రవి, రహీముద్దీన్, రాణా ప్రతాప్, కూరాకుల సమ్మన్న, రాగుల శంకర్ వ్యవహరించారు. జిల్లాలోని జానపద,



డప్పు, ఒగ్గు కథ, కోలాటం, చిందు యక్షగానం, నాటక, గిరిజన సంప్రదాయ కళాకారులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి సమాన హక్కులు, గుర్తింపు కల్పిస్తామని నూతన కార్యవర్గం తెలిపింది. కళాకారుల కోసం ప్రత్యేక కళాభవనం ఏర్పాటు, శిక్షణ తరగతులు, సాంస్కృతిక ప్రదర్శనల నిర్వహణకు కృషి చేస్తామని పేర్కొంది. మరుగున పడుతున్న జానపద కళలకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు సంఘాన్ని ముందుకు నడిపిస్తామని వెల్లడించింది.

బీరన్న కుంటలో సమస్యలు పరిష్కరించాలి



ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : నగరంలోని 32వ డివిజన్ బీరన్న కుంట కట్ట ప్రాంతంలో 30 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా నాయకుడు సింగారపు బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట గ్రీవెన్స్ వద్ద ధర్నా నిర్వహించారు. డ్రైయినేజీ నిర్మాణం పూర్తయ్యాకే సిసి రోడ్లు వేయాలని, రోడ్లను ఆక్రమించి నిర్మించిన ప్రహరీ గోడలు, ఇతర కట్టడాలను తొలగించాలని కోరారు. కళింగబార్ నుండి కొయ్యవాడ వరకు ప్రభుత్వ మ్యాప్ ప్రకారం 33 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మించాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాంతంలో మౌళిక సదుపాయాలు కల్పించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొండమ్మ, శ్రీనివాస్, సుధాకర్, చంటి, నరేష్, శ్రావణ్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి:

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ప్రజాపక్షం/ వరంగల్ : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 188 అర్జీలను స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 63, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు 27, డిఆర్‌డిఓ 18, పిడి హౌసింగ్ 14, ఉపాధి శాఖ 13, వ్యవసాయ శాఖ 12 రాగా వివిధ శాఖలకు సంబంధించి మరో 41 అర్జీలు అందినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి సమస్యలపై వచ్చిన పిటిషన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారుల ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల వారిగా ప్రభుత్వ పథకాల అమలు తీరు, అర్హులైన లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, అభివృద్ధి పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. పథకాల అమలులో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని తెలిపారు. ప్రజలకు అందించే ప్రభుత్వ సేవల్లో జాప్యం లేకుండా చూడాలని, లబ్ధిదారుల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ నిర్ణీత సమయంలో పరిష్కారం చూపాలని ఆదేశించారు. జిల్లా లో చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు ఎల్. కిషోర్ కుమార్, వైవి గణేష్, డిఆర్‌ఓ విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ వసంత, హౌసింగ్ పిడి విష్ణు వర్ధన్ రెడ్డి, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రాజిరెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ విశ్వప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

ఎన్ ఎఫ్ ఐడబ్ల్యూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదాలక్ష్మి

ప్రజాపక్షం/వరంగల్ : ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలని, ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదాలక్ష్మి అన్నారు. వరంగల్ పట్టణంలోని శివనగర్ వరంగల్ జిల్లా సిపిఐ కార్యాలయంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కౌన్సిల్ సమావేశం సుంకరి భవాని అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహిళా సంఘాలు నిరంతరం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మహిళలపై జరుగుతున్న దాడులు, వేధింపులు, వరకట్న వేధింపులు, నిరుద్యోగం, ఉపాధి సమస్యలు, మహిళలకు సమాన హక్కులు వంటి అంశాలపై ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల హక్కుల సాధన కోసం భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటాలను మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని, మహిళల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి రహేళ, ఉదయశ్రీ, మంజుల, షమీనా, రజిని, శ్వేత, దూమాల పద్మ, లక్ష్మి, రాజేశ్వరి, లక్ష్మి, వినోద, సునిత, సర్వర్, మమత పాల్గొన్నారు.

చిన్న మల్లారెడ్డిని పరామర్శించిన ఎంఎల్‌ఏ మాధవరెడ్డి

ప్రజాపక్షం/నెక్కొండ : నెక్కొండ మాజీ సొసైటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రావుల చిన్న మల్లారెడ్డి ఇటీవల కాలు విరిగి శస్త్ర చికిత్స చేయించుకోగా, నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి సోమవారం ఆయన నివాసానికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. ఈ పరామర్శలో టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల అధ్యక్షుడు లావుడ్యా తిరుమల్, సొసైటీ చైర్మన్ చల్లా శ్రీపాల్‌రెడ్డి, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ఏడుపాయలకు కాసుల పంట!

వేలం పాటల్లో రూ.2.76 కోట్ల ఆదాయం
గతేడాదితో పోలిస్తే రూ.48.45 లక్షల అదనపు రాబడి

ప్రజాపక్షం/పాపన్నపేట : ఏడుపాయలు ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వనదుర్గ భవానీ దేవస్థానానికి ఈ ఏడాది కానుల వర్షం కురిసింది. ఆలయ పరిధిలోని వివిధ హక్కుల కేటాయింపునకు నిర్వహించిన సీల్ టెండర్ కమ్ బహిరంగ వేలం పాటల్లో భారీ స్పందన లభించింది. ఈ ఏడాది వేలం ద్వారా దేవస్థానానికి రూ.2.76 కోట్ల ఆదాయం సమకూరింది. గత ఏడాది రూ. 2,27,55, 000 ఆదాయం రాగా, ఈసారి రూ.48.45 లక్షల అదనపు ఆదాయం లభించినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, ఇంచార్జి ఈఓ వీరేశం, ఇన్‌స్పెక్టర్ రంగారావు వెల్లడించారు.



నాలుగు హక్కులకు భారీ ధర

దేవస్థానం కార్యాలయంలో ఒక సంవత్సరం కాలపరిమితికి సంబంధించి నిర్వహించిన సీల్ టెండర్ కమ్ బహిరంగ వేలంలో నాలుగు ప్రధాన హక్కులను టెండరుదారులు దక్కించుకున్నారు.

కొబ్బరికాయల విక్రయ హక్కు : మెదక్‌కు చెందిన డి. లింగోజి రూ.1,21,10,000లకు దక్కించుకున్నారు. ఒడిబియ్యం పోగు చేసుకునే హక్కు: నాగ్సన్‌పల్లికి చెందిన ఎస్. బాలరాజ్ రూ.1,13,10,000లకు పొందారు. పూజా సామగ్రి విక్రయ హక్కు నాగ్సన్‌పల్లికి చెందిన బి. నరస గౌడ్ రూ.34,50,000లకు దక్కించుకున్నారు. పాదరక్షల భద్రపరిచే కేంద్రం నిర్వహణ హక్కు నాగ్సన్‌పల్లికి చెందిన ఎం. దుర్గ గౌడ్ రూ.7,30,000లకు పొందారు.

గతేడాదిపై అదనపు ఆదాయం

గత ఏడాది రూ.2,27,55,000 ఆదాయం సమకూరగా, ఈ ఏడాది రూ.2,76,00,000 ఆదాయం లభించింది. దీంతో గతేడాదితో పోలిస్తే రూ.48.45 లక్షల మేర అదనపు ఆదాయం సమకూరింది. దేవస్థానానికి ఆదాయం పెరగడం పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. దేవస్థానం వద్ద కొబ్బరి ముక్కలు, తలనిలాలు, ఎంటర్ టైన్ మెంట్ లకు సంబంధించిటెండరుదారులు ఆసక్తి చూపకపోవడంతో వాటివేలంప్రక్రియనువాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇన్‌చార్జి ఈఓ వీరేశం, సూపరింటెండెంట్ రంగా రావు దేవస్థానం సిబ్బంది, సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ,రవి కుమార్, యాదగిరి, నరేష్, విట్టల్,పలువురు టెండరుదారులుపాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం

ప్రజాపక్షం/కమలాపూర్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీల అమలుతో పాటు ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యా ప్తంగా 4.63 లక్షల కొత్త పెన్షన్లను ఈ నెల 19న సిద్ధిపేట వేదికగా సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గానికి కొ త్తగా 3351 పెన్షన్లు మంజూరయ్యాయని వెల్లడించారు. ఇచ్చిన హామీల్లో భాగంగా అ ర్హులైన లబ్ధిదారులందరికి త్వరలోనే గ్రామాలు,పట్టణాల్లో చేయూత పెన్షన్ పత్రాల ను అందజేస్తామని ఆయన సృష్టం చేశారు.

నేడు నూతన పెన్షన్ దారులకు ఎమ్మెల్యే అనుమతి పత్రాలు

ప్రజాపక్షం/ఆత్మకూరు : మండలంలోని జిఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నూతనంగా ఆత్మకూరు మండల వివిధ గ్రామాలలో మంజూరైన 579 మంది పెన్షన్ దారులకు పరకాల ఎమ్మెల్యే రేవూరు ప్రకాష్ రెడ్డి చే నూతన పెన్షన్ అనుమతి పత్రాలు జారీ చేయడం జరుగుతుందని స్థానిక ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియ చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు నూతన పెన్షన్ దారులు హాజరై తమ యొక్క అనుమతి పత్రాలను పొందాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి పిల్లల ప్రజావాణి

ప్రజాపక్షం/ములుగు : పిల్లల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సోమవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో పిల్లల ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో యూనిసెఫ్ భాగస్వామ్యంతో నా రోజు..నా హక్కులు...నా భవిష్యత్ నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఖేలో ఇండియా క్రీడలకు హనుమకొండ సిద్ధం

ప్రజాపక్షం/హనుమకొండ : జాతీయస్థాయి ఖేలో ఇండియా యూత్ గేమ్స్–2026 అథ్లెటిక్స్ పోటీల నిర్వహణకు హనుమకొండను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమవుతోంది.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియాన్ని ఖేలో ఇండియా నోడల్ ఆఫీసర్ పవన్‌తో కలిసి సందర్శించి, కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించి, నిర్ణీత గడువులోగా అన్ని పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టేడియంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై హనుమకొండ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కొత్త ప్రశాంతను అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ 18 నుంచి 21వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జేఎన్ఎస్ స్టేడియంలో 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్–2026 అథ్లెటిక్స్ పోటీలు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సు మారు 1,500 మంది క్రీడాకారులు, కోచ్‌లు, అధికారు లు, సాంకేతిక బృందాలు ఈ పోటీలకు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా స్టేడియంలో మౌలిక సదుపాయాలు, క్రీడా వ సతులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, భద్రత తదితర ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే అభివృద్ధి పనుల్లో జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. పోటీల సందర్భంగా వైద్య బృం దాలు, అంబులెన్సులు అందుబాటులో ఉంచడంతో పాటు పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, క్రీడాకారులకు వసతి, భోజనం, రవాణా సౌకర్యాల కల్పనకు ప్రత్యేక చర్య లు చేపడుతున్నారు. జీడబ్ల్యూఎంసీ,ఆర్‌అండ్‌బీ,వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖ తో పాటు క్రీడా శాఖ సమన్వయం తో ఏర్పాట్లు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా యు వజన క్రీడా శాఖ అధికారి,ఆర్‌అండ్‌బి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఆశలకు ఫిక్స్‌డ్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలి
డిసెంబర్ 15 నుండి నిరవధిక సమ్మె
సిఐటియు, బిఆర్టియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ధర్నా

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ఆశాలకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, బిఆర్టియు హనుమకొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట గంటపాటు మహాధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆశా యూనియన్ గౌరవాధ్యక్షులు సిఐటి యు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ కాం గ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో లో ఆశాలకు రూ.18,000ల ఫిక్స్ వేతనం, ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి మూ డు సంవత్సరాలు గడుస్తున్న అనేక సందర్భాల్లో చలో హైదరాబాద్ చలో అసెంబ్లీ కార్యక్రమాలు చేసిన సందర్భంగా వే తనాలు పెంచుతామని హామీ ఇచ్చిన ప్రభుత్వము అధికారులు దానిని అమలు చేయడం లేదని ఆయన విమర్శించా రు. ఆశలకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత క ల్పించాలని, రూ.50 లక్షల ఇన్సూరెన్స్, రూ.50,000ల మట్టి ఖర్చులను వెంటనే నిర్ణయించాలని.రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలి. పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రతి ఆదివారం, పండుగలకు సంవత్సరానికి 20 రోజులు క్యాజువల్, 6 నెలలు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలని, ప్రసూతి సెలవులు నిర్ణయించాలి.ఎఎన్ఎం, జిఎన్ఎం ట్రైనింగ్ చేసిన ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి.2వ పిఆర్ సిలో ఆశా వర్కర్లకు రూ.30,000 లు కనీస వేతనం నిర్ణయించాలి. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన 2 డిఎలు ఆశాలకు వర్తింపజేయాలి.ఆశాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేయాలని, లేనిపక్షంలో డిసెంబర్ 15వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆశలు నిరవధిక సమ్మె చేస్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు చుంచు రాజేశ్వరి, యాకూబీ, బండారి మంజుల, ప్రేమలత, రమాదేవి,కల్పన,శ్రీవాణి, శోభ, కవిత, పద్మ సంధ్య, లావణ్య, శ్రీలత, పుతి లి, కరుణలత,లీల, లతోపాటు ఆశాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఓరుగల్లు గడ్డపై మెరిసిన చిన్నారి తేజస్విని ప్రతిభ
మ్యాజిక్ ప్రదర్శనతో ఆకట్టుకుని అవార్డు అందుకున్న చిన్నారి

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లోని పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, జెబి కల్చరల్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓరుగల్లు చిల్డ్రన్స్ అవార్డ్స్–2026 వేదుకల్లో చిన్నారి తేజస్విని మ్యాజిక్ ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉభయ తెలుగు రాష్ట్రాల కళాకారుల సంక్షేమ మండలి అధ్యక్షులు, కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ శ్రీ ఈగ మల్లేశం గారి



చేతుల మీదుగా చిన్నారి తేజస్విని అవార్డు అందుకుంది. చిన్నారుల ప్రతిభను ప్రోత్సహిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించిన జెబి కల్చరల్ ఆర్ట్స్ సొసైటీ నిర్వాహకులు జడల శివ, జడల హరిత, గట్టు మహేష్ బాబు, అనిత రెడ్డి, పెద్ది అజయ్ కుమార్ తదితరులను అభినందించారు. చిన్నారి తేజస్విని అవార్డు అందుకోవడం పట్ల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

మిత్రుడి కుటుంబానికి అండగా శ్రీ గురుకుల విద్యాలయం

ప్రజాపక్షం/ఐనవోలు : నర్సంపేటలోని శ్రీ గురుకుల విద్యాలయంలో 1998–99 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న మిత్రులంతా తమ స్నేహబంధాన్ని చాటుకున్నారు. హనుమకొండ జిల్లా, ఐనవోలు మండలం నందనం గ్రామానికి చెందిన తమ ప్రియ మిత్రుడు ఈ. రాజు అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబానికి అండగా నిలిచారు.రాజు కుమారుల భవిష్యత్తు అవసరాల నిమిత్తం 1998–99 పదో తరగతి బ్యాచ్ మిత్రులందరూ కలిసి రూ. 1,00,000 (లక్ష రూపాయలు) సేకరించి, ఆ మొత్తాన్ని వారి భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడేలా పోస్ట్ ఆఫీస్‌లో డిపాజిట్ చేశారు.మిత్రుడి కుటుంబానికి కష్టకాలంలో అండగా నిలవడంతో పాటు, ఆయన కుమారుల భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించాలనే మంచి ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.స్నేహబంధం, మానవత్వం, ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబానికి అండగా నిలవడం వంటి గొప్ప విలువలకు ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది. రాజు ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుమారుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని మిత్రులందరూ ఆకాంక్షించారు.

ఎనుమాముల మార్కెట్ కార్యదర్శికి జెఎసి మద్దతు



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : వరంగల్ లోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్లో వ్యాపారులకు, అధికారులకు మధ్య జరిగిన వాగ్వివాదంలో కార్యదర్శి శ్రీనివాసు ను అవమానిస్తూ మాట్లాడారని తెలిసి హనుమకొండ జిల్లా జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్, వరంగల్ జిల్లా జేఏసీ చైర్మన్ గాజే వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ ను పరామర్శించి మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ ఆర్.లక్ష్మ ణుడు నీ కలిసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నారు. అధికారులకు, ఉద్యోగులకు ఉద్యోగ సంఘాల నేతలుగా సంపూర్ణ సహకారాలు అందిస్తామని పేర్కొంటూ అధికారులపై వ్యక్తిగత దూషణలకు పాల్పడడం సరైనది కాదని ఉద్యోగ సంఘాల నేతలుగా ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.కలెక్టర్ సూచనలతో రైతులకు ఇబ్బందులు కలగకూడదనీ అధికారులు సయోధ్యకు వెళ్లడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేతలు బైరి సోమయ్య, సదానందం, పుల్లూరు వేణుగోపాల్, శ్యాంసుందర్, రాము నాయక్, సారంగపాణి, లక్ష్మీ ప్రసాద్, భాస్కర్, అశోక్, కిరణ్, ప్రణయ్, పృద్వి, సుధాకర్ ,నికిల్, మహేందర్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం
సన్నధాన్యానికి క్వింటాల్‌కు రూ.2961 చెల్లింపు

ప్రజాపక్షం/ఖానాపురం : ఖానాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పివిసిఎస్) ఆధ్వర్యంలో మండలంలోని ధర్మారావుపేట, బుధరావుపేట, మంగళవారిపేట గ్రామాల్లో సోమారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పివిసిఎస్ చైర్మన్ వల్లే శ్రీనివాస్ యాదవ్, ఏఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు ముఖ్య అతిథులుగా హాజరై కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం సన్నవడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ కలిపి మొత్తం రూ.2961 చెల్లిస్తోందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరతో పాటు బోనస్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పివిసిఎస్ డైరెక్టర్లు భాషబోయిన రవి, దేవినేని వేణుగోపాల్‌రావు, బాలు, లక్ష్మ ణ్, చెడిపాక రజిత, సునావత్ బిచ్యా నాయక్, సర్పంచ్‌లు మాట్రాజు వెంకన్న, పెసరు రాణి, గొంది సుజాత, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు అంబాదాస్ మృతి



ప్రజాపక్షం/బచ్చన్న పేట: మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు వద్దుల అంబదాస్ (43) అనారోగ్యంతో మృతిచెందాడు. అంబదాస్ మృతి విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతి పట్ల స్పందించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అంత్యక్రియల ఖర్చుల కోసం ఆర్థిక సహాయం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాపర్తి హరిప్రసాద్ మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. కేసిరెడ్డిపల్లి సర్పంచ్ అరెరవి కుమార్ అంబదాస్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. మృతుని భార్య భాగ్య, కుమారుడు రాజేష్ ఉన్నారు.

వెంకటేష్ మృతికి యజమానులు సంఘీభావం



ప్రజాపక్షం/పాలకుర్తి: మండల కేంద్రానికి చెందిన శ్రీశ్రీ ఫెర్టిలైజర్ షాప్ యజమాని వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం పట్ల మండల ఫెర్టిలైజర్ షాపుల యజమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో వెంకటేష్ మృతికి సంఘీభావం తెలుపుతూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఫెర్టిలైజర్ సంఘం అధ్యక్షుడు అడ్డూరి భూపాల్ రావు, యజమానులు శివ, హరీష్, సంతోష్, మధు, ప్రశాంత్, ఆంజనేయులు, నజీర్, ప్రవీణ్, శోభన్, కార్తీక్, రవి మృతికి సంతాపం తెలిపారు.

బీమా సౌకర్యాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/గార్ల: మాజీ ప్రధాని భారత రత్న ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతీష్టాత్మకంగా జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెడుతోంది, ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణా గౌడ్ తెలిపారు. ఇల్లందు శాసనసభ్యుడు కోరంకనకయ్య ఈదేశాల మేరకు స్థానిక మండల కేంద్రంలో ముఖ్య నాయకులతో సోమవారం నాడు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణా గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు శ్రీమతి శంషాద్ బేగం, సర్పంచులు గుగులోత వీర్యానాయక్, భానోత్ మోతీలాల్ నాయక్, యాకూబ్ పాషా, మండల నాయకులు జర్పుల పృథ్వీరాజ్ నాయక్, భూక్య అశోక్ నాయక్ భూక్య సర్వేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్లలో అవకతవకలు

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బిసి ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం బిక్షపతి గౌడ్



ప్రజాపక్షం/భూపాలపల్లి: ధనవంతులైన అగ్రవర్ణాల పిల్లలకు ఈడబ్ల్యూఎస్ కోటాలో ఇస్టారీతిన అధికారులు సర్టిఫికెట్లు జారీ చేయడం వల్ల నిరుపేద అగ్రవర్ణాల పిల్లలు విద్య, ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని అక్రమ సర్టిఫికెట్లు పొందిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీసీ ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం బిక్షపతి గౌడ్ ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల, మండలలోని పలు గ్రామాల్లో పదులు, వందల ఎకరాలలో భూములు ఉన్న పిల్లలకు పేద ఓసీల కింద అధికారులు ఈడబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్లు మంజూరు చేశారని, దీనివల్ల అర్హులైన అగ్రవర్ణ నిరుపేదల పిల్లలతో పాటు, బీసీ కోటకు గండిపడి , చదువుకుందామంటే సీట్లు రాక, చదువుకున్న వారికి ఉద్యోగాలు రాక పేద అగ్రవర్ణాల, బిసి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాధికారులను తప్పుతోవ పట్టించి. ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్లు పొంది ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారిపై జిల్లా అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసి, విచారణ చేపట్టి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, అక్రమంగా ఉద్యోగాలు పొందిన వారినీ ఉద్యోగాల నుంచి తొలగించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు.

స్కాట్ శిక్షణతో క్రమశిక్షణ, స్నేహభావం

మెదక్ జిల్లా విద్యాధికారి రాజు



ప్రజాపక్షం/మెదక్ : స్కాట్, గైడ్ శిక్షణ విద్యార్థుల్లో క్రమశిక్షణ, సామాజిక సేవ, దేశభక్తి పెంపందుతుందని మెదక్ జిల్లా విద్యాధికారి రాజు పేర్కొన్నారు. సోమవారం హవేలీ ఘనపూర్ మండలం మహాత్మా గాంధీ జ్యోతిబాపులే (ఏంజె బి)ఖాళీ చేసిన స్కూల్ లో మెదక్, కామారెడ్డి జిల్లాలకు సంబంధించిన స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టనులకు శిక్షణ తరగతులకు మెదక్ జిల్లా విద్యాధికారి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా విద్యాధికారి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్ లు ఏడు రోజులు పాటు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్కౌట్ ఏఎస్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రలో ఈరోజు సంగారెడ్డి, జీడిమెట్ల, మహబూబ్ నగర్, మెదక్ జిల్లాలో స్కౌట్ మాస్టర్, గైడ్ కెప్టెన్ లకు శిక్షణ ఇస్తున్నారు. స్కౌట్ గైడ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా స్కౌట్ జిల్లా కార్యదర్శి రాజేందర్, రాష్ట్ర అబ్జర్వర్స్ వెంకట స్వామి, జిల్లా శిక్షణ అధికారి మహిపాల్, ఆర్గనైజర్ కార్యదర్శి నాగరాజు, గైడ్ ఎల్వోసి అమర జ్యోతి, డిఆర్పి లతీఫా, శిరీష, మెదక్, కామారెడ్డి జిల్లాల స్కౌట్ మాస్టర్, గైడ్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యార్థులకు కేంద్ర మంత్రి ప్రశంసలు

సృజనాత్మకతకు గురువు డాక్టర్ మడక మధు మార్గదర్శకత్వం



ప్రజాపక్షం/మహాదేవపూర్: జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లోను అపారమైన ప్రతిభ దాగి ఉందని మహాదేవపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమ ఆవిశ్కరణలతో నిరూపించారు.శనివారం హైదరాబాద్‌లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు డాక్టర్ మడక మధు విద్యార్థులతో కలిసారు.ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వినూత్న ఆలోచలు, ప్రయోగాలు, సాంకేతిక పరిజ్ఞానానికి సంబందించిన అంశాలను మంత్రికి వివరించారు. విద్యార్థులు ప్రదరి వంచిన ఆవిష్కరణలను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆసక్తిగా పరిశీలించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకుని ప్ర శంసించారు.ఉపాధ్యాయుడు మడ్క మధు మ్గాదర్శకత్వలో విద్యార్థులు వినూత్న ప్రయోగాలపై ఆసక్తి కనబర్చడం, తమ ప్రతిభను ప్రదర్శిచడం విశేషంగా నిలిచింది.విద్యార్థుల్లో దాగి న్న సృజనాత్మకతను వెలికితీస్తూ వారిని నూతన ఆవిష్కరణల వైపు ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయుడు మడక మధును పలువురు అభినందిస్తున్నారు. ఉపాధ్యాయుడు మడక మధుకు విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్థుల ప్రశంసలు, అభినందనలు తెలుపుతున్నారు.

ఖేలో ఇండియా క్రీడలు విజయవంతం చేయాలి



ప్రజాపక్షం/ములుగు: తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 11 నుండి 22 వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026ను విజయవంతం చేయాలని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కలెక్టర్లకు సూచించారు. సోమవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎనిమిది జిల్లాల్లో 20 వేదికలపై పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో క్రీడలపై విస్తృత ప్రచారం చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. కలెక్టరేట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, పార్కులు, ప్రధాన కూడళ్లలో లోగో, మస్కట్‌తో పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ములుగు కలెక్టరేట్ నుండి కలెక్టర్ బోర్డుడే హేమంత్ సహదేవరావు, జిల్లా అటవీశాఖ అధికారి వికాస్ మీనా, జిల్లా యువజన, క్రీడల అధికారి ధర్మా నాయక్, తదితరులు హాజరయ్యారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

చేయనున్న రాజ్యసభ ఎంపి వేం నరేందర్‌రెడ్డి

ప్రజాపక్షం/గూడూరు: మహబూబాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చట్టేందుకు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఎంపి బలరాం నాయక్ మంగళవారం గూడూరు మండలంలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా ఉదయం 11 గంటలకు కాట్రపల్లి గ్రామంలో అర్పణపల్లి నాగారం రహదారిని సింగిల్ లేన్ నుంచి డబుల్ లేన్‌గా విస్తరించే పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు నెక్కొండ గూడూరు రహదారిపై పాఖాల వాగు హైలోవల్ బ్రిజ్జి నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించనున్నారు. 12.15 గంటలకు జాతీయ రహదారి 365 పై గూడూరు జంక్షన్ వద్ద కూడా స్థల పరిశీలన చేపట్టనున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు నెక్కొండ గూడూరు రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు గూడూరు గుండెంగ గూడూరు కేసముద్రం రహదారుల అభివృద్ధి పనులు పూర్తయితే ఆయా గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయంలో తగ్గే అవకాశం ఉంది అనంతరం మధ్యాహ్నం 1.30 నుంచి 2.30 గంటల వరకు నాయకపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ పద్మనాభరెడ్డి దినకర్మలో పాల్గొని 2.30 గంటలకు బొద్దుగొండ గ్రామంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను పరిశీలించనున్నారు. గూడూరు మండలంలో రహదారుల అభివృద్ధి మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన ఈ పర్యటనపై స్థానికంగా ఆసక్తి నెలకొంది.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

జిల్లా యువజన, క్రీడల అధికారి రఘు

ప్రజాపక్షం/భూపాలపల్లి: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన, క్రీడల అధికారి రఘు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ, జిల్లా కేంద్ర గ్రంథాలయం లో 59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీ రఘు పాల్గొన్నారు. లైబ్రేరియన్ లు కృష్ణ, శారద గార్లు శాలువ తో రఘును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పాఠశాలల ఉపాధ్యాయులు కె.తిరుపతి, ప్లైళ్ల క్రాంతి కుమార్, యన్ తుకారాం, గ్రంథాలయ సిబ్బంది రాకేష్, సంపత్, పాఠకులు, విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి



ప్రజాపక్షం/వాజేడు: మండలంలోని పెద్ద గొల్లగూడెం మండల ప్రాథమిక పాఠశాలలో బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్డి, మధ్యాహ్న భోజనం తయారు చేసెందుకు వంటశాల నిర్మించాలని విద్యార్థులు జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్డి లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, మధ్యాహ్న భోజనం తయారు చేయాడానికి వంటశాల లేకపోవడంతో వంట నిర్వహణలో సమస్యలు తలెత్తున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించాలని పాఠశాలలో మరుగుదొడ్డి, వంటశాల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోనెరు సంస్థ ప్రతినిధి పూనెం జయసుధ, సామాజిక కార్యకర్త సుమన్, విద్యార్థులు పాల్గొన్నారు.

గార్లలో అయ్యప్పస్వామి ఆలయ శంకుస్థాపన

ప్రజాపక్షం/గార్ల: గార్ల మండల కేంద్రంలోని రైతు వేదిక సమీపంలో శ్రీ అయ్యప్పస్వామి నూతన దేవాలయ నిర్మాణ పనులకు సోమవారం అంకురార్పణ జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా ఈ శంకుస్థాపనమహోత్సవాన్ని శ్రీ ధర్మాశాస్తా దేవాలయ ట్రస్ట్ కమిటి సభ్యులు నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, స్థానిక సర్పంచ్ దంపతులు ముఖ్య కర్తలుగా వ్యవహరించి శాస్త్రోక్తంగా పూజా కారక్రమాలు నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మండల కాంగ్రేస్ అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, జయశంకర్, దుర్గారావు, తోడేటి విజయ రాముడు, తాళ్లూరి రవిందర్ బిక్షపతి అనిల్, స్థానిక ప్రజాప్రతినిదులు,వివిద శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా విజయదుర్గ అమ్మవారి వార్షికోత్సవం

ప్రజాపక్షం/కొండపాక : కొండపాక మండలం మర్పడగ శ్రీ విజయదుర్గ అమ్మవారి దేవాలయ 17 వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. క్షేత్ర నిర్వాహకులు దేవి ఉపాసకులు చెప్పెల హరినాథ్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పంచామృత, వివిధ పలరస 108 కళాశాలతో అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ సంతాన మల్లికార్జున స్వామికి అభిషేకం, హవన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్షేత్ర నిర్వహణ కమిటీ సభ్యులు చీకోటి మల్లికార్జున్, గట్టు విట్టల్, మర్యాల వీరేశం, దేవసాని మల్లేశం, మర్యాల రవిందర్, తిరుపతి రెడ్డి, నర సింహారెడ్డి, సత్యం, సత్యనారాయణ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు గిట్టుబాటు ధర

డిసిసిబి మాజీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి

ప్రజాపక్షం/కొండపాక : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని డిసిసిబి మాజీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. పిఎస్‌సిఎస్ ఆధ్వర్యంలో కొండపాక, వెలికట్ట దుద్దెడ, మర్పడగ తదితర గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కనక రాములు, ప్రణీత్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ సురేందర్ రావు వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీ బియ్యంలో అవినీతి జరిగితే కఠిన చర్యలు

ప్రజాపక్షం / హుస్నాబాద్ : రేషన్ డిలర్లు అవినీతికి పాల్పడినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ప్రజా పంపిని అధికారి రాజిరెడ్డి హెచ్చరించారు. హుస్నాబాద్ పట్టణంలోని 3811002 శివాజి నగర్‌లో గల డీలర్ మారుపాక మల్లేశం పేదలకు పంపిని చేయవలసిన బియ్యంను ఆక్రమంగా అమ్ముకుంటు తూకం తక్కువ తూకం వేస్తున్నరంటు పట్టణంలోని కొందరు సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుతో కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని పలు రేషన్‌షాపులతో పాటు మారుపాక మల్లేశం దుకాణంను తనిఖీ చేశారు ఈ సందర్భంగా షాపులోని రిజిస్టర్ స్టాక్, ఫోజిషన్ నిల్వ ఉన్న బియ్యంను పరిశీలించారు. కాలనీలోని పలువురి ప్రజాభిప్రాయంను ఆడిగి తెలేసుకున్నారు. రేషన్ బియ్యం అమ్మినా కొన్న చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆలాగా డీలర్ షిప్‌ను రద్దుకూడ చేస్తామని హెచ్చరించారు.

మాజీ సిఎం కెసిఆర్ సతీమణి శోభ ప్రత్యేక పూజలు

ప్రజాపక్షం/కొండపాక : కొండపాక మండలం మర్పడగ విజయదుర్గ సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో మాజీ సిఎం కెసిఆర్ సతీమణి కల్వకుంట్ల శోభారాణి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక సోమవారం తో పాటు విజయ దుర్గ మాత ఆలయ వార్షికోత్సవం సందర్భంగా కెసిఆర్ సతీమణి శోభారాణి దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాధ శర్మ స్వాగతం పలికారు. ముందుగా సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో హరినాథ్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు అభిషేకము, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రజలు నీటి వనరులను కాపాడుకోవాలి



ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు, ఎలోనినో ప్రభావంతో ఎదురయ్యే కరువు పరిస్థితులు, పరిసరాల పరిశుభ్రత, రోడ్డు భద్రతనియమాలు, గంజాయి నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళా బృందం ధూల్మిట్ట మండల కేంద్రంలో ఆట పాటలు, నాటికల ద్వారా చైతన్య కార్యక్రమం నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి బిజ్జురి రవి కుమార్, తెలంగాణసాస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ జి.వి. వెన్నెలక్క ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తుషాలపురం రాజు, వార్డు సభ్యులు, తెలంగాణసాస్కృతిక సారధి గజ్వేల్ బృందం లీడర్ పిల్లిట్ల శ్యామ్, ధూల్మిట్ట గద్దర్ గెంటే హరి ప్రసాద్, పుల్లూరు యాదగిరి, పిన్నింటి రత్నం, ఎన్. కనుకయ్య, పి. శ్రీనివాస్, ఎ. సిద్దులు, దప్పు తండ బిక్షపతి, బండారు నర్సయ్య, చేదరి పద్మ, రాచపల్లి శైలజ, సల్ల మమత, గ్రామ మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొనారు.

సబ్బండ వర్గాల ప్రజలు కెసిఆర్ కోసం ఎదురుచూస్తున్నారు

మెదక్‌లో బీఆర్ఎస్ నేతల పాదయాత్రకు ఘన స్వాగతం పలికిన కౌన్సిలర్లు బట్టి ఉదయ్, దీపక్ కుమార్



ప్రజాపక్షం / మెదక్ : తెలంగాణలో మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, కెసిఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ బిఆర్ఎస్ నాయకులు ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం నుంచి ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసం వరకు ప్రత్యేక పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మెదక్‌కు చేరుకున్న పాదయాత్ర బృందానికి బిఆర్ఎస్ కౌన్సిలర్లు బట్టి ఉదయ్, దీపక్ కుమార్, నాయకులు ఇందాద్ అలీ, మాయ మల్లేశం, చంద్ర మోహన్ గౌడ్, మల్లేశం ఇతర నేతలు స్వాగతం పలికారు. కల్వకుంట్ల సర్పంచ్ అందె కొండల్ రెడ్డి, శంకరంపేట మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ యాత్రకు ముందు నాయకులు ఏడుపాయల అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శంకరంపేటఆర్ మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, రజక్‌పల్లి సర్పంచ్ కనకరాజు, బిఆర్ఎస్వీ నియోజకవర్గ నాయకులు గంజి నవీన్ శ్రీనివాస్, మావురం రాజు, నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు వినయ్, ప్రవీణ్, సల్మాన్, నగేష్, అంతేలి నాగరాజు, కనుక రాజు, స్వామి, రాజు, శేఖర్, శ్రీకాంత్, సాయి, నరేష్, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ధూల్మిట్ట మండల వార్డు మెంబర్ల ఫోరం కమిటీ ఏకగ్రీవం

అధ్యక్షుడిగా నాచగోని పూర్ణచందర్ గౌడ్ ఎన్నిక



ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి మహేష్ ఆదేశాల మేరకు, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జూపల్లి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ధూల్మిట్ట మండల వార్డు మెంబర్ల ఫోరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా నాచగోని పూర్ణచందర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఎనగందుల యాదగిరి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా పేరం బాలరాజు, ఇస్లావత్ కీమా, జాటోతు రవి, దాసరి మనోజ్, గుండె అనూష కిరణ్, ధరావత్ జబ్బర్ లాల్ ఎన్నికయ్యారు. సలహాదారులు సిరిగిరి శ్రీనివాస్, తుషాలపురం బాలయ్య నియమితులయ్యారు. నాతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు రాష్ట్ర, జిల్లా వార్డు మెంబర్ల ఫోరం నాయకులు , శుభాకాంక్షలు తెలిపారు.

దుద్దెడ మాజీ సర్పంచ్ కొంక వెంకటేశం మృతి

నివాళిగా ప్రభుత్వ పాఠశాలల బంద్

ప్రజాపక్షం/కొండపాక : కొండపాక మండలం దుద్దడ గ్రామానికి చెందిన నేత కార్మిక కుటుంబీకుడు, గ్రామ మాజీ సర్పంచ్ కొంక వెంకటేశం (71) సోమవారం పరమపదించారు. ఆయన మృతి పట్ల గ్రామస్తులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కొంక వెంకటేశం మృతికి సంతాప సూచకంగా, ఆయనకు ఘన నివాళి అర్పిస్తూ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను బంద్ (బైకాట్) పాటించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. 2002 నుండి 2007 వరకు ఐదు సంవత్సరాల పాటు దుద్దడ గ్రామ సర్పంచ్‌గా పనిచేసిన వెంకటేశం, తన పదవీ కాలంలో గ్రామానికి ఎనలేని సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారు. నేత కార్మిక కుటుంబం నుండి వచ్చి, ప్రజా సేవలో తనదైన ముద్ర వేసిన వెంకటేశం మరణం గ్రామానికి తీరని లోటని చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు వడ్లకొండ శ్రీనివాస్, మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొజ్జ నరేందర్, బిఆర్ఎస్ నాయకులు గోనే శ్రీనివాస్, బొజ్జ మహదేవ్ ,బింగి వేణు, పంతం వెంకటేశం ,నరేందర్, షాదుల్ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన అంతిమయాత్రలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, నేత కార్మికులు, యువకులు మరియు పెద్ద ఎత్తున పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలుచేసిన మంత్రి పొన్నం



ప్రజాపక్షం / హుస్నాబాద్: నవంబర్ 16 .కోటి కార్తీక మాసం సోమవారం సందర్భంగా హరి హరులకు ప్రత్యేకమాస ప్రతిక మాసంగా భావిస్తారు. హుస్నాబాద్ పట్టణంలో మరకత శివాలయం, సిద్దేశ్వార గుట్టపైన ఉన్న శివాలయాల్లో వేంకటేశ్వరలయంలో వేకువ జామున నుండి వందలాది మంది భక్తుల శివాలయాల్లో క్యూ లైన్లు నిలబడి శివుడికి అభిషేకాలు చేసి భగవంతుడి ఆశిస్సులు పోందారు. తెలంగాణ బి సి రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడు వారి సతీమని తో శివాలయంలో ప్రధాన పూజారి ఆనిల్ శర్మ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదములు పంపిని చేసి మంత్రి దంపతులకు ఆశీర్వజనం చేశారు.



కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి

ప్రజాపక్షం/గజ్వేల్: కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం సీఈవో జితేందర్ రెడ్డి, సర్పంచులు పావని మోహన్ రెడ్డి, బూరుగుపల్లి భిక్షపతి, లింగ రవి, సజనిత భిక్షపతి రెడ్డితో కలిసి మైలారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కష్టపడి పండించిన పంటలను దళారులకు విక్రయించి నష్టపోవద్దని తెలిపారు. అలాగే నిర్దేశించిన నిబంధనల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని కోరారు. గ్రేడ్ మొదటి రకం ధాన్యానికి రూ.2461/ సాధారణ రకం ధాన్యానికి రూ 2441/ మద్దతు ధర ప్రభుంత్వ చెల్లిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఎల్మినో, రైతుల ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకొని అధికారులు కొనుగోలు చేసిన ధాన్యం సొమ్ము వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని సూచించారు.

జగదేవ్‌పూర్‌లో

ప్రభుత్వం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఐకేపి ఎపిఎం గ్యార నర్సయ్య పేర్కొన్నారు. సోమవారం జగదేవ్‌పూర్ మండలంలోని తిగుల్, మునిగడప, చాట్లపల్లి అలాగే పిఎసిఎస్ ఆధ్వర్యంలో వట్టిపల్లి, దౌలాపూర్ తదితర గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించి వారిని ఆర్థికంగా ఎదుగేందుకు ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, పిఎసిఎస్ అధికారులు ఐకేపి సిసిలు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న బేగంపేట రోడ్డును వెంటనే పూర్తి చేయాలి..

సిపిఐ మండల సహాయ కార్యదర్శి సంగెం మధు

ప్రజాపక్షం/బెజ్జంకి: మండల కేంద్రం నుండి బేగంపేట రోడ్డు పనులను అసంపూర్తిగా పూర్తి చేసి వదిలి వేసిన సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోని వెంటనే రోడ్డు పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి సంగెం మధు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ప్రజావాణీ కార్యక్రమంలో సిపిఐ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కల్లూరి బాలమల్లు,ఎస్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కోడి మృతితో రచ్చ.. పోలీస్ స్టేషన్‌కు పంచాయతీ!

ప్రజాపక్షం/చేర్యాల : ఓ కోడి మృతి ఇద్దరి మధ్య వివాదానికి దారితీసింది. కారు ఢీకొని కోడి చనిపోవడంతో మొదలైన చిన్న పాటి పంచాయితీ కాస్తా మాటమాట పెరిగి చివరకు పోలీస్ స్టేషన్ మెట్టెక్కింది. ఈ ఆసక్తికర ఘటన చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆకునూరు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే , సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన పొడాల రాములు పెంచుకుంటున్న కోడిని సోమవారం ఓ కారు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో కోడి మృతిపై కారు యజమానిని రాములు ప్రశ్నించగా, కారు యజమాని దురుసుగా సమాధానమిస్తూ బెదిరింపులకు పాల్పడ్డాడని బాధితుడు రాములు ఆరోపించాడు. చిన్న కోడి మృతి, పెద్ద పంచాయితీగా మారి పోలీస్ స్టేషన్‌కు చేరడం స్థానికంగా ఆసక్తికర చర్చకు దారితీసింది.

సీతారాముల వారి ఆలయ రథశాల నిర్మాణానికి శ్రీకారం

ప్రజాపక్షం/కొండపాక : కొండపాక శ్రీ సీతారాముల వారి ఆలయ రథశాల నిర్మాణానికి సోమవారం శ్రీకారం చుట్టారు. రోడ్డు వెడల్పు కారణంగా నిర్మాణం చేయడంలో ఆలస్యం ఏర్పడింది. సోమవారం భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. రథశాల నిర్మాణం పూర్తి ఖర్చు తానే భరిస్తానని రామాలయ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి తెలిపారు. వీలైనంత తొందరగా నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో రామాలయ డైరెక్టర్ లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాపక్షం/పాపన్నపేట: కారు బైక్ ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కుర్తివాడ గ్రామానికి చెందిన సార యేసు (48) మెదక్ నుండి స్వగ్రామానికి బైక్‌పై వస్తున్నాడు. ఈ క్రమం లో పాపన్నపేట వైపు నుండి మెదక్ వెళ్తున్న ఓ కారు యూసుఫ్ పేట్ గ్రామీణ బ్యాంకు ఎదురుగా ఢీకొట్టింది. ఈ సంఘట నలో యేసు అక్కడి కక్కడే మరణించాడు. కాగా యేసు కు భార్య ముగ్గురు కూతుళ్లు ఉన్నట్లు తెలిసింది.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ నాగేష్

ప్రజాపక్షం/మెదక్: జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ నాగేష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రజావాణి దరఖాస్తును స్వీకరించారు. అందులో భూ భారతి 15, ఇందిరమ్మ ఇండ్లు 10, పెన్షన్లు 5,ఇతర 55, మొత్తం 85 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, ఎఒ యునాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పేదలకు సిఎం సహాయనిధి చేయూత

ప్రజాపక్షం/నిజాంపేట : ఆపద సమయంలో అందుతున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోంది. నిజాంపేట మండలం నస్కల్ గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన మొత్తం రూ.50 వేల చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. నెమటూరి శంకర్ గౌడ్‌కు రూ.39 వేలు, దేశెట్టి లక్ష్మి కి రూ. 11 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాతి లక్ష్మి గౌడ్, పాగల దేవరాజు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దికుంట శ్రీను, రహీం, సులేమాన్, శ్రీకాంత్, దేవరాజు, స్వామి గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

7వ వార్డులో నూతన పార్కు ప్రారంభం

ప్రజాపక్షం/పటాన్‌చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 7 వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కును ముఖ్య అతిథిగ విచ్చేసిన గూడెం మధుసూదన్ రెడ్డి ,ఇస్నాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మోటి సుమలత శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలలో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడం చిన్నారులు ఆటలాడుకోవడానికి వృద్ధులు , మహిళలు ప్రశాంతంగా సమయం గడపడానికి పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం ఆహ్లాదం, పర్యావరణ, పరిరక్షణకు పార్కులు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అంజనేయులు, కిషోర్ రెడ్డి, రాహుల్ రెడ్డి, ఎంపిపి శ్రీశైలం, కాలనీ ప్రజలు , ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

సగరులను బిసి–డి నుండి బిసి–ఎ లోకి మార్చాలి



ప్రజాపక్షం/మెదక్: సగరులను బి.సి 'డి నుండి బిసి'ఎ లోకి మార్చాలని అలాగే సగరుల డిమాండ్ల సాధనకై మెదక్ కలెక్టరేట్ ముందు సగరుల నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్ కు వినతిపత్రం సమర్పించారు. మెదక్ జిల్లా సగర సంఘం అధ్యక్షులు సంధిళ్ల సాయిలు సగర మాట్లాడుతూ సగరులను బి.సి 'డి నుండి 'ఎ లోకి మార్చాలని డిమాండ్ చేశారు. సగర ఫెడరేషన్ ను కార్పొరేషన్ గా మార్చి పాలక మండలిని నియమించాలన్నారు. జి.ఒ. 59 ని సవరణ చేసి ప్రభుత్వ కాంట్రాక్టు పనులలో సగరులకు రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని కోరారు. సగరులను నిర్మాణ రంగ కార్మికులుగా గుర్తించి ఆరోగ్య భద్రత కార్డు ఇవ్వడంతో పాటు పెన్షన్ పథకం అమలు చేయాలని, హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై సగర భగీరథ మహర్షి విగ్రహాన్ని నెలకొల్పాలన్నారు. ఈ నిరసనలో జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్ సగర, కోశాధికారి ధ్యాప బాలకిషన్ సగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మర్కు దత్తాద్రి సగర, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కల్లెట్ల రవీందర్ సగర, జిల్లా నాయకులు ధ్యాప రాజు సగర, రెడ్డిపల్లి ముకుందం సగర, ఉప్పరి శేఖర్ సగర, రామారపు యాదగిరి సగర, ఉప్పరి సాయిలు సగర, ఉప్పరి యాదగిరి సగర, ఉప్పరి నవీన్ సగర, ద్యాప బాబు సగర, రాములు సగర, ఉప్పరి సాయిబాబా సగర మర్కు, అజేష్ సగర, రేవెల్లి వినయ్ సగర తదితరులు పాల్గొన్నారు.

పిల్లల మాటకు విలువ ఇద్దాం వారి అభిప్రాయాలను గౌరవిద్దాం

అదనపు కలెక్టర్ నాగేష్



ప్రజాపక్షం/మెదక్: బాలల హక్కుల పరిరక్షణ, పిల్లల సమస్యల పరిష్కారంతో పాటు వారి అభిప్రాయాలకు ప్రాధాన్యత కల్పించాలనే లక్ష్యంతో జిల్లాలో ప్రత్యేకంగా పిల్లల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో బాలల దినోత్సవం, బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూనిసెఫ్ భాగస్వామ్యంతో ''నా రోజు.. నా హక్కులు.. నా భవిష్యత్'' అనే నినాదంతో నిర్వహించిన పిల్లల ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులను ఆహ్వానించి, ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే విధానాన్ని ప్రత్యక్షంగా చూపించారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారు చదువుతున్న పాఠశాలల్లో, నివసిస్తున్న ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభిప్రాయాలను శ్రద్ధగా విని, వారు సమర్పించిన వినతిపత్రాలను పరిశీలించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా, మండల స్థాయిల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ, సమస్యల పరిష్కార విధానం, వివిధ శాఖల అధికారులు నిర్వర్తించే బాధ్యతలను విద్యార్థులకు స్వయంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, ఎఒ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాలలో న్యాయ అవగాహన

సీనియర్ సివిల్ జడ్జీ బి.సౌజన్య



ప్రజాపక్షం/సంగారెడ్డి: సంగారెడ్డిలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంగారెడ్డి ఆధ్వర్యంలో కార్యదర్శి ,సీనియర్ సివిల్‌జడ్జీ బి.సౌజన్య న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా జాతీయ న్యాయ సేవాదికార సంస్థ రూపొందించిన డి,ఏ.డబ్లుఎన్ స్కీం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే అనర్థాలు యువతిపై వాటి ప్రబావం ,మాదక ద్రవ్యాల వినియోగాన్ని నివారించాల్సిన అవశ్యకత బాదితులకు అందుబాటులో ఉన్న సహాయ సేవలు,పునరావాస మార్గాల గురించి వివరించారు. అదే విధంగా ర్యాగింగ్ నిషేద చట్టం పోక్సో చట్టం సైబర్ నేరాలు, వాటికి సంబందించిన చట్టపరమైన నిబందనలపై అవగాహన కల్పించారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్ కు పాల్పడటం చట్టరీత్య నేరమని విద్యార్థులు పరస్పరం గౌరవం స్నేహబావంతో మెలగాలని సూచించారు. పోక్సో చట్టం ద్వారా బాలబాలికలకు కల్పించబడిన రక్షణ బాలలపై లైగింక వేదింపులకు సంబందించిన నేరాలు బాదిత పిల్లలకు అందుబాటులో ఉన్న చట్టపరమైన రక్షణ ,న్యాయ సహాయం గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు తమ హక్కులు ,బాధ్యతలను గుర్తించి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని కార్యదర్శి సూచించారు. చట్టపరమైన సమస్యలు ఎదురైనప్పుడు జిల్లా న్యాయ సేవాధికారసంస్థ ను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, ఆద్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

సుస్మిత మృతికి కారకుడైన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ప్రజాపక్షం/నిజాంపేట : మహబూబాబాద్ జిల్లా నడివాడ గ్రామంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన సుస్మిత ఆత్మ హత్య ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పిఎస్ మెదక్ జిల్లా అధ్యక్షుడు గరుగుల శ్రీనివాస్ మాదిగ అన్నారు. ప్రేమ పేరుతో రెండేళ్లపాటు మోసం చేసి పెళ్లికి నిరాకరించిన యువకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా జీ.కొండూరు మండలం వెలగలూరు గ్రామానికి చెందిన ఎర్రగుంట నాగేంద్ర కులాంతర వివాహం చేసుకున్న నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని వేధింపులకు గురిచేయడం దారుణమన్నారు. నాగేంద్ర కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని, వారిని వేధిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దళితుల రక్షణకు ఉన్న చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని గరుగుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

రబీలో వరి సాగు వద్దు..

ప్రజాపక్షం/పెద్దశంకరంపేట: ఎల్ నినో ప్రభావంతో రానున్న రబీ సీజన్‌లో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని మండల అధికారులు సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం పెద్దశంకరంపేటలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నారాయణ మాట్లాడుతూ దుకాణాల్లో నిల్వ ఉన్న వరి విత్తనాలను కంపెనీలకు తిరిగి పంపించాలని, నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామసభల ద్వారా రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. తనిఖీల్లో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో సబ్సిడీపై పైపులు స్ప్రింక్లర్లు

ప్రజాపక్షం/అల్లాదుర్గం: రానున్న యాసంగి 2026–27 సీజన్‌లో ఎలొనినో ప్రభావం నేపథ్యంలో రైతులు వరికి బదులుగా జొన్న, మొక్కజొన్న, పెసర, మినుము, శనగ, వేరుశనగ తదితర ఆరుతడి పంటలు సాగు చేయాలని అల్లాదుర్గం మండల వ్యవసాయ అధికారి నెలవంక సూచించారు. సోమవారం ఆమె మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, 25 పైపులు, 5 స్ప్రింక్లర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, బిసిలకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం సబ్సిడీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే 25 ఎకరాల నిరంతర సాగు భూమి కలిగిన రైతుల సమూహాలకు సోలార్ ఫెన్సింగ్ సదుపాయం కూడా అందుబాటులో ఉందన్నారు. రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని నీటి పొదుపుతో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని కోరారు.

గరీబోళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత

ప్రజాపక్షం/కొల్చారం: మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన 39 మంది అర్హులకు ప్రభుత్వం చేయూత పింఛన్లు మంజూరు చేసింది. ఈ మేరకు లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు ప్రొసీడింగ్స్ కాపీలను పంపిణీ చేశారు. ఒకేసారి 39 మందికి పింఛన్లు మంజూరు కావడంపై జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పుల్లబోయిన దుర్గేష్, మాజీ సర్పంచ్ గడ్డమిది నర్సింలు హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛన్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఆవుల రాజిరెడ్డికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

ఫిర్యాదుల పరిష్కారంలో జవాబుదారీతనం పాటించాలి

- అదనపు కలెక్టర్ సంగీత

ప్రజాపక్షం/సంగారెడ్డి : ప్రజల నుంచి అందే ఫిర్యాదులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ప్రతి ఫిర్యాదుపై అధికారులు జవాబు దారితనంతో వ్యవహరించాలని అదనపు కలెక్టర్ సంగీత సూచించారు. ఏ ఒక్క వినతిని నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతయుతంగా పరిష్కరం చూపాలని సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంగీత ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ ప్రా ంతాల నుంచి వచ్చిన ఆర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి సంబందిత శా ఖల అధికారులకు తగిన సూచనలు చేసారు. కార్యక్రమంలో మొత్తం 75 వినతులు, అందాయి. వీటిలో సంగారెడ్డిడివిజన్ నుంచి 16, నారాయణఖేడ్ డివిజన్ నుంచి 3, కలెక్టరేట్ పరిధిలో 56 వినతులు, నమోదయ్యాయి. జహీరాబాద్ ,అందోల్, డివిజన్ల, నుంచి ఏలాంటి వినతలు అందలేదని అధికారులు తెలిపారు. వివిధ శాఖల్లో ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ముఖ్యమంత్రి ప్రజావాణికి సంబందించిన ఆర్జీలను సైతం ప్రాదాన్యతతో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి ఫిర్యాదుపై క్షేత్ర స్థాయిలో అవసరమైన విచారణ, చేపట్టి బాదితులకు సంతృప్తి కరమైన పరిష్కారం అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే పోటీలు

ప్రజాపక్షం/పటాన్‌చెరు : పటాన్‌చెరు మండలం బానూర్ గ్రామంలోని స్నేహ ఫంక్షన్ హాల్‌లో వపర్ డ్రాగన్ పోటోకాస్ స్పోర్ట్స్ కరాటే ఆకాడమీ ఇండియా ఆధ్వర్యంలో చైర్మన్ గోపాల్ యాదవ్ సారథ్యంలో రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కాటా శ్రీనివాస్ గౌడ్ పోటీలను ప్రారంబించి విజేతలకు మెడల్స్ సర్టిపికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో ఆత్మరక్షణ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ,శారీక దృడత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువతను క్రీడల వైపు ప్రొత్సహించేందుకు ఇలాంటి రాష్ట్ర స్థాయి పోటీలు, నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్రీడాకారులు భవిష్యత్తులో జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.